# 1

# పరిచయం:

# ప్రోత్సాహకర వాక్యము

మీకు ఎప్పుడయినా నిరుత్సాహంగా అన్పించిందా? మనలో అనేకమంది విభిన్న సమయాల్లో నిరుత్సాహపడే ఉంటారు.[1] మనం ఇప్పుడు ధ్యానం చేయబోతున్న బైబిల్లోని గ్రంథం ప్రతి నిరుత్సాహాన్ని పారద్రోలుతుంది. అది హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక. హెబ్రీ పత్రిక గురించి మీరు ఎన్నడూ యిలా ఊహించియుండరు కానీ, ఇది ఆ పత్రిక యొక్క ఉద్దేశములలో ఒకటి అని మనం చూస్తాము. ఈ ప్రారంభ పాఠములోను, రాబోయే పాఠములను నేర్చుకునేందుకు కొంత నేపథ్యమును ఇక్కడ ఇస్తున్నాను. తద్వారా మీరు వాటిని అర్థం చేసుకుని, గ్రహించి, "ప్రోత్సాహకర వాక్యము" నుండి ప్రయోజనం పొందునట్లు చేస్తుంది.

### బుద్ధి చెప్పడమా, ఆదరించడమా లేక ప్రోత్సాహపరచడమా?

1985లో హెబ్రీ పత్రికను చివరిలో మాకు Neil R. Lightfoot బోధించేవారు. Lightfoot గారు తన క్లాసును ప్రారంభిస్తూ యిలా అన్నారు, "హెబ్రీ పత్రికను అధ్యయనం చేయుటకు 13వ అధ్యాయం సరయినది."[2] 13:22లో హెబ్రీ గ్రంథకర్త యిలా వ్రాస్తున్నాడు, "సహోదరులారా, మీకు సంక్షేపముగా వ్రాసియున్నాను గనుక ఈ *హెచ్చరికమాటను* సహించుడని మిమ్మును వేడుకొనుచున్నాను" (నొక్కి చెప్పింది నాది).

"హెచ్చరిక" అను పదం *paraklesis* అను పదంనుండి వచ్చింది, ఇది *parakaleo* అను పదం యొక్క నామవాచక రూపం. *Parakaleo* అంటే, "ప్రక్కన కూర్చుని చెప్పడం" (*para* ["to the side"] మరియు *kaleo* ["to call"])[3] – సహాయం కొరకు పిలవడం. ఈ పదాన్ని "హెచ్చరిక" (హెబ్రీయులకు 13:22) లేదా "ఆదరణ" (1 థెస్సలొనీకయులకు 4:18) అని అనువాదం చేయవచ్చు. 10:25లోని మాటను NASB "పురికొల్పుట" క్రియా రూపంలో అనువదించింది. అంటే, ప్రోత్సాహపరచుట అంటే "హెచ్చరించడం" మరియు "ఆదరించడం" అను కార్యములున్నాయి. హెబ్రీ గ్రంథకర్త తన మాటలతో కొన్నిసార్లు నిరాశలోనున్న వారిని ఆదరిస్తున్నాడు. అలాగే కొన్నిసార్లు హెచ్చరిక మాటలతో వారిని సవాలు చేస్తున్నాడు.

నా కుమార్తెలు నాతో కూడ ఉన్నప్పుడు నేను వారిని ప్రోత్సహించుటకు ఎప్పుడూ ప్రయత్నించేవాడిని. కొన్ని సమయాలలో వారు తమ్మును తాము *మెరుగు* పర్చుకునేందుకు, సరిదిద్దుకునేందుకు కొన్నిసార్లు ఆదరణ మాటలు, మరికొన్ని సార్లు హెచ్చ*రిక* మాటలను చెప్పేవాడిని (చూడు హెబ్రీయులకు 12:5, 7). మనం నిరాశ చెందినప్పుడు మనకు ఆదరణ మాటలు కావాలి; కానీ కొన్నిసార్లు హెచ్చరిక మాటలు కూడ అవసరం.

**గ్రహీతులు: ఎవరికి ప్రోత్సాహం అవసరం?**

ఈ గ్రంథం యొక్క ప్రాచీన శీర్షిక "హెబ్రీయులకు" అని మాత్రమే ఉండినది. హెబ్రీ అనేది యూదులు మాట్లాడే భాష. "హెబ్రీయులు" అనేది యూదా ప్రజలను సూచించే పదం. వాక్యంలోని[4] పాత నిబంధన వాక్య భాగాలను, ఉదహరణలను బట్టి ఇది యూదా క్రైస్తవులను ఉద్దేశించి వ్రాయబడిందని అర్థమవుతుంది.

అయితే ఇది సాధారణంగా యూదా క్రైస్తవులందరినీ ఉద్దేశించి వ్రాయబడలేదు, గాని, ఒక ప్రత్యేక యూదా క్రైస్తవులనుద్దేశించి వ్రాయబడింది (చూడు 13:17). ఈ క్రైస్తవులను గ్రంథకర్త వ్యక్తిగతంగా ఎరిగియున్నాడు (చూడు 13:18, 19, 23). అంతేగాక ఈ గ్రంథం మొత్తానికి సహవాసమును గూర్చి ఉద్దేశించి వ్రాయబడినది కాదు గానీ సహవాసంలోని ఒక గుంపునుద్దేశించి వ్రాయబడింది (చూడు 13:17, 24).

ఈ యూదా క్రైస్తవులు ఎవరో మనకు స్పష్టంగా తెలియదు అలాగే వారు ఏ ప్రాంతంలో నివసించేవారో కూడ తెలియదు[5] కానీ మన వాక్యభాగం వారి గురించిన సమాచారాన్ని యిస్తుంది. వారు రెండవ తరం క్రైస్తవులు (2:3). కొద్దికాలం క్రితమే వారు సువార్తను అంగీకరించినవారు (5:12; 10:32). వారు ఎంతో ఉత్సాహముతో క్రైస్తవ జీవితమును ఆరంభించారు (6:10; 10:33, 34) గాని, త్వరలోనే నీరసించిపోయారు. వారు ఎంతోకాలం ఆరాధనకు హాజరు కాలేకపోయారు (10:25). వారు సంఘ పెద్దల నాయకత్వాన్ని ఖచ్చితంగా అనుసరించలేకపోయారు (13:17). వారు విశ్వాసమును వీడే ప్రమాదంలో ఉన్నారు[6] (2:1, 3; 6:1-6; 10:26-31).

వారి నిరుత్సాహానికి కారణమయిన అంశాలు ఏమిటి? ఒక కారణం హింస (10:32). ఇది మరింత తీవ్రరూపం దాల్చింది (12:4). అలాగే వారు తిరిగి యూదా మతములోనికి తిరిగి వెళ్ళుటకు ఒత్తిడి చేయబడ్డారు (బహుశ క్రైస్తవేతర యూదులచేత కావచ్చు). "క్రైస్తవ్యంలో ప్రధాన యాజకుడు లేడు, బలులు లేవు, యెరూషలేము వంటి మహా పట్టణము లేదు" వంటి మాటలు క్రైస్తవులకు వ్యతిరేకంగా చేయబడి ఉంటాయి. అయితే క్రైస్తవ్యంలో ఇవన్నీ ఉన్నాయని; క్రైస్తవ్యంలో అవి మరింత *మేలైనవని* గ్రంథకర్త దీనికి ప్రతిస్పందిస్తున్నాడు.[7]

మనలో అనేకమంది యూదా క్రైస్తవులు కాదు కాబట్టి మనకు ఇది అన్వయిస్తుందా? మనం యూదా క్రైస్తవులము కాకపోయినా మనం దీనికి సంబంధించిన వారము. మనం కూడ క్రైస్తవ జీవితమును ఉత్సాహవంతముగా ప్రారంభించియుండవచ్చు. కానీ సమయం గడిచే కొద్దీ మన ఉత్సాహం నీరుగారిపోవచ్చు. మనం లోకంలోని సరదాలను, అది అందించే ఉత్సాహాన్ని మనం కోల్పోతున్నామని లోకం మన చెవుల్లో గుసగుసలాడుతుంది, తిరిగి మన పాత జీవితమునకు తిరిగెళ్ళిపోవాలని, లోకంలో మునిగి పోవాలని మనం శోధించబడు తుంటాము. *ఎవరైనా* అందించే *దేనికంటెను* క్రైస్తవ్యంలోని ఆశీర్వాదములు మేలుకరమైనవని హెబ్రీ *పత్రిక* చెప్పే సందేశాలలో *ఒకటి.*

**గ్రంథకర్త: ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు?**

గ్రంథకర్త తనను తాను పేర్కొనలేదు.[8] ఎవరికి అసలు ఈ పత్రిక వ్రాయబడిందో వారికి

మాత్రమే గ్రంథకర్త తెలుసు (చూడు 13:19), గాని మనకు తెలియదు.

ఎన్నో శతాబ్దాల తరబడి హెబ్రీ పత్రిక పౌలు పత్రికలలో ఒకటిగా చెప్పబడింది. KJVలోని కొన్ని ముద్రణలలో దీని శీర్షిక యిలా వ్రాయబడింది: "అపొస్తలుడైన పౌలు హెబ్రీయులకు వ్రాసిన పత్రిక." అయితే కొద్ది సంవత్సరాల క్రితం పౌలు యొక్క గ్రంథకర్తృత్వము ప్రశ్నించ బడింది. "పౌలు హెబ్రీ పత్రికను *వ్రాసియుండకపోవచ్చు*" అన్న మాటలు వినబడడం మొదలయ్యాయి. ఇందుకు భిన్నంగా, పత్రికలోని అనేక వచనములు పౌలు *మాటలువలె* తోస్తున్నాయి (ఉదాహరణకు 13:22-25). పౌలు ఈ గ్రంథమునకు గ్రంథ కర్త కాదు అన్న ముక్తాయింపును నేను ఇవ్వడం లేదు. నా దగ్గర సమాచార అధ్యయనం ప్రకారం[9] హెబ్రీ పత్రిక పౌలుచేత వ్రాయబడియుంటుంది లేదా పౌలు చేత స్ఫూర్తినొందిన లూకా, సీల, అపొల్లో లేదా బర్నబా వంటి వారిచేతనైనను వ్రాయబడియుండవచ్చునన్న ముక్తాయింపునకు నేను వచ్చాను. నా స్నేహితుడొకడు యిలా అన్నాడు, "హెబ్రీ పత్రిక గ్రంథకర్తృత్వం గురించి నాకు తెలిసినదేమంటే ఇది మాత్రం ఖచ్చితంగా తిమోతి చేత వ్రాయబడ*లేదు*" (చూడు హెబ్రీయులకు 13:23).

గ్రంథకర్త ఎవరన్నది మనకు స్పష్టంగా తెలియదుకానీ, అతడ్ని గురించిన కొన్ని సత్యాలు మాత్రం మనకు తెలుసు:

- అతడు మంచి బోధకుడు. పత్రికలో ఎక్కువ భాగం వ్రాయబడిన ప్రసంగముగా ఉంది.
- *ఎవరినుద్దేశించి* అతడు వ్రాస్తున్నాడో వారి గురించి శ్రద్ధ చూపిస్తున్నాడు. మన ఆత్మీయ స్థితిని గురించి పట్టించుకునే స్నేహితులు మనకు కావాలి.
- అతడు దేవుని మీద ఆధారపడ్డాడు (చూడు 4:7; 13:5).

హెబ్రీ పత్రిక గ్రంథకర్త గురించి మనకు తెలిసిన సత్యమేమంటే, ఇది పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడింది (చూడు 3:7). దేవుడు మనలను గురించి *శ్రద్ధ* తీసుకుంటున్నాడు కాబట్టి పరిశుద్ధాత్ముడు మన కోసం ఈ పత్రికను దాచియుంచాడు. ఆయన మనకు *సహాయం* చేయాలని, మనల్ను బలపరచాలని అనుకుంటున్నాడు – అవును మనం నిరాశలోనున్నప్పుడు మనల్ను ప్రోత్సాహపరుస్తున్నాడు.

**సారాంశం: ప్రోత్సాహం ఏ రూపంలో ఉంది?**

పత్రిక యొక్క కూర్పు చాలా ప్రత్యేకమైనది. "ఇది ఒక గ్రంథంవలె ప్రారంభమయి, ప్రసంగంవలె కొనసాగి, పత్రికగా ముగిసింది."[10] ఇంతకు ముందు చెప్పబడిన విధంగానే, ఇది వ్రాయబడిన ప్రసంగంవలె కనబడుతుంది. ప్రసంగంలో బోధకుడు ఉపదేశం (వాదన) మరియు అన్వయింపు (హెచ్చరిక)లను సమన్వయపరుస్తున్నాడు:

I. వాదన: ప్రవక్తలకంటే, దూతల కంటే క్రీస్తు శ్రేష్ఠుడు (1:1-14).
II. హెచ్చరిక (2:1-4).
III. వాదన: దూతలకంటే, మోషే కంటే క్రీస్తు శ్రేష్ఠుడు (2:5-3:6).

IV. హెచ్చరిక: (3:7–4:16).
V. వాదన: క్రీస్తులో శ్రేష్ఠమైన యాజకత్వం ఉంది, భాగం 1 (5:1–10).
VI. హెచ్చరిక: (5:11–6:20).
VII. వాదన: క్రీస్తులో శ్రేష్ఠమైన యాజకత్వం ఉంది, భాగం 2 (7:1–10:18).
VIII. హెచ్చరిక: (10:19–13:25).

ఒక వాదన తరువాత, హెచ్చరిక మాటను ఏ విధంగా చక్కగా అన్వయింపుగా పొందుపరిచాడో హెబ్రీ పత్రికను చదువుటలో గమనించవచ్చు. ఉదాహరణకు, 1:14 యొక్క భావమును 2:5 ఎలా కొనసాగిస్తుందో, 5:10లోని ఆలోచనను 7:1 ఎలా కొనసాగిస్తుందో గమనించండి.

నిరాశలోనున్న ఆ క్రైస్తవులకు రెండు విషయాలు అవసరం: (1) సందేహమును పూర్తిగా తీర్చే బలమైన బోధన. (2) అవిశ్వాసమును పారదోలే బలమైన ప్రోత్సాహం (క్రైస్తవ జీవితమును జీవించుటకు). హెబ్రీ పత్రికలో 5:12–14 ఒక ముఖ్య భాగం.[11] వారు వాక్యమును ధ్యానం చేయడంలో విఫలమయ్యారు అని ఇది తెలియజేస్తుంది. వారు ఎదుగవలసినంతగా ఎదుగలేదు; వారు క్రైస్తవులుగా పరిణతి చెందలేదు.

అప్పటి ఆది క్రైస్తవుల వలె మనమూ ఈ నాడు ఇదే అవసరతలోనున్నాము. హెబ్రీ పత్రిక చాలా విలువైన సమాచారాన్ని మరియు అవసరమగు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఈ ప్రత్యేక పత్రికను అధ్యయనం చేయడంలో మంచి విద్యార్థిగా ఉండుటకు, దీన్ని అర్థంచేసుకుని ఎదుగుటకు నిర్ణయించుకోండి.

ఇతర నేపథ్య విషయములు ఎప్పుడు గ్రంథం వ్రాయబడిన దానిగూర్చి ఉన్నాయి. యూదుల బలుల ఆచారం ఇది వ్రాయబడిన కాలములో ఆచరణలో ఉందని అర్థమవుతుంది (చూడు 9:6–10; 13:10). ఒకవేళ ఇదే అయితే, క్రీ.శ. 70లో యెరూషలేము ధ్వంసం కావడానికి ముందే ఇది వ్రాయబడియుండాలి. ప్రారంభించుటకు తగినంత నేపథ్య సమాచారం ఇయ్యబడింది. తరువాత పాఠంలో మన వాక్య ధ్యానమును ప్రారంభించుదాము.

---

సూచనలు

[1]ప్రజలను నిరాశ పరిచే సందర్భాలను గురించి ఉదాహరణలివ్వండి. [2]Neil R. Lightfoot, 1985 సెప్టెంబరు 13న టెక్సాస్‌లోని ఫోర్టవర్త్‌లో హెబ్రీ పత్రిక మీద జరిగిన ఏసీయా తరగతి దీనికి ప్రారంభ పాఠముగా హెబ్రీయులకు 13 నుండి చెప్పబడింది. [3]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 217. [4]పాత నిబంధన అవగాహన లేకుండా హెబ్రీ పత్రికలోని కొన్ని భాగాలను గ్రహించడం కష్టం. [5]వారి ప్రాంతం గురించిన ఊహలలో యెరూషలేము, రోము కూడ ఉన్నాయి. [6]"Apostatizing" (స్వధర్మ పరిత్యాగం) అంటే ఒకని సొంత మతమును విడిచి పెట్టడం. [7]"మేలైనది" అనేది హెబ్రీ పత్రికలో ఒక మూల పదం. [8]ఇది బైబిల్లోని మిగతా గ్రంథాలు అయిన నాలుగు సువార్తలు మరియు అపొస్తలుల కార్యము విషయములోనూ సత్యం. [9]ఈ అధ్యయనం ముందు, హెబ్రీ పత్రికను వ్రాయలేదన్న మాటను నేను అంగీకరించే వాడిని. ఈ అధ్యయనం తరువాత, దీనికి అతడే సరయిన వాడని ముక్తాయింపునకు వచ్చాను. కాని ఇప్పుడు దీనిని నిరూపించడం సాధ్యం కాలేదు. [10]Neil R. Lightfoot, *Jesus Christ Today* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 43.

[11]పత్రికలోని ఎక్కువ భాగం తృతీయ పురుషలో ఉంది కాని ఈ వాక్యభాగం మాత్రం ద్వితీయ పురుషలో ఉంది ("నీవు").